క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో హోమపూజలు



రుద్రవరంలో హోమ పూజలు చేస్తున్న భక్తులు

రుద్రవరం: మండల కేంద్రమైన రుద్రవరం, ఎల్లావత్తుల గ్రామాల్లో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి విశేష పూజలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తొమ్మిదో రోజు శుక్రవారం రుద్రవరంలో అమ్మవారు వాసవీ మాతగాను, ఎల్లావత్తులలో దుర్గామాతగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. హోమాది పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చోళవేటి సూర్యానారాయణ, దాతలు గంగిశెట్టి తిమ్మయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రుద్రవరం పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ వరప్రసాదు సిబ్బందితో కలిసి అమ్మవారి చిత్రపటం వద్ద ఆయుధాలను ఉంచి ప్రత్యేక పూజలు గావించారు.

కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆల్‌మేవా జిల్లా గౌరవాధ్యక్షులు అబులైజ్, అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్. నబిరసూల్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాలలో వివిధ కేంద్ర సంస్థలు ఉండి అందులో పని చేసే ఉద్యోగుల పిల్లలు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారన్నారు. కేంద్రీయ విద్యాలయాన్ని స్థాపించాలని కోరారు. హౌసింగ్ బోర్డులోని దూర్‌దర్శన్ కేంద్రం 5 ఎకరాల విస్తీర్ణం ఉందన్నారు. ఇక్కడ నిర్మిస్తే బాగుంటుందని కలెక్టర్‌కు వివరించారు. నంద్యాలలో పీఎంజేవీకే స్కీమ్ ద్వారా నిర్మిస్తున్న ఆరు భవన సముదాయాల్లో ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సద్భవన భవన్ నిర్మాణ ప్రక్రియ ఇంత వరకు ప్రారంభించలేదన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు

నంద్యాల: చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగను జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శుక్రవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు విజయదశమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మల గన్న అమ్మ, ముగ్గురమ్మల మూలపుటమ్మ, దుర్గమ్మతల్లి ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్కరికీ విజయాలు సిద్ధించడంతో పాటు జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

మద్యం దుకాణాలకు 150 దరఖాస్తులు

కోవెలకుంట్ల: స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాలుగు మండలాల్లో నూతన మద్యం విధానంలో కేటాయించిన మద్యం దుకాణాలకు శుక్రవారం చివరి రోజు గడువు ముగిసే సమయానికి 150 దరఖాస్తులు అందినట్లు ఆ శాఖ సీఐ తఖీబాషా తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్టేషన్ పరిధిలోని ఆయా మండలాల్లో 11 దుకాణాలకు నోటిఫికేషన్ విడుదలైందన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో కోవెలకుంట్ల మండలంలోని ఐదు షాపులకు 77 దరఖాస్తులు, సంజామల మండలంలో నాలుగు షాపులకు 38, దొర్నిపాడు మండలంలో ఒక దుకాణానికి 17, ఉయ్యాలవాడలో ఒక షాపుకు 18 చొప్పున దరఖాస్తులు అందాయని వెల్లడించారు. ఈ నెల 14వ తేదీ నంద్యాల కలెక్టర్ కార్యాలయ ఆవరణలో లక్కీడిప్ ద్వారా మద్యం దుకాణాలు కేటాయిస్తామని తెలిపారు. ఆయనతో పాటు ఎస్‌ఐలు సందీప్‌యాదవ్, ప్రవీణ్ కుమార్ నాయక్ ఉన్నారు.



మహాచండికాదేవి అలంకారంలో కాళికాంబదేవి



బాలాజీ కల్యాణ మండపంలో రాజరాజేశ్వరిదేవి



సంజీవనగర్ రామాలయంలో మహిషాసురమర్దినిగా కాశీవిశాలాక్షి



ప్రత్యేక అలంకారంలో వాసవీ మాత



మహిషాసురమర్దిని అలంకారంలో నిమిషాంబదేవి



ప్రత్యేక అలంకారంలో కోటా సుంకులా పరమేశ్వరిదేవి



ముత్యాలపాడులో గాయత్రీదేవి అలంకరణలో అమ్మవారు



ఉయ్యాలవాడలో మహిషాసురమర్దిని

జయ జయహే మహిషాసురమర్దిని

నంద్యాల(వ్యవసాయం): దసరా శరన్నవరాత్రులు పట్టణంలో వైభవంగా కొనసాగుతున్నాయి. 9వ రోజైన శుద్ధ నవమి సందర్భంగా శుక్రవారం పలు దేవాలయాల్లో ఉదయం నుంచి గణపతిపూజలు, నవగ్రహ పూజలు, రాహుకాల పూజలు, కంకణధారణ, స్వామి, అమ్మివార్లకు విశేష పూజలు, పూలంగిసేవ కార్యక్రమాలు, లలితా సహస్రనామాలు, వేదపారాయణాలు, హోమాలు నిర్వహించి సాయంత్రం ప్రదోష కాల పూజల అనంతరం ప్రత్యేక మండపాల్లో అమ్మవారిని మహిషాసురమర్దిని, దుర్గాదేవిగా అలంకరించి విశేష పూజల చేసి భక్తులను దర్శనానికి అనుమతించారు.

- మెయిన్‌బజార్‌లోని అమ్మవారిశాలలో వాసవీ కన్యకాపరమేశ్వరి మూలవిరాట్‌కు ఉదయం పంచామృతాభిషేకాలు నిర్వహించి అమ్మవారిని విశేషాలంకరణ గావించారు. కలశస్థాపన, దేవి పారాయణం, నవగ్రహ యంత్రజపాదులు, మూలమంత్ర జపాదులు, మూలవిరాట్‌కు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేపట్టారు. సాయంత్రం అమ్మవారిని ప్రత్యేక మండపాలలో మహారాజ్ఞిదేవిగా అలంకరించారు. కాళికాంబ దేవస్థానంలో కాళికాంబదేవికి ఉదయం పంచామృతాభిషేకాలు, విశేష పూజలు చేపట్టి అమ్మవారిని స్వర్ణాభరణ అలంకారంలో అలంకరించారు. సాయంత్రం అమ్మవారిని మహాచండీకాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.బాలాజీ కాంప్లెక్స్‌లో అమ్మవారిని రాజరాజేశ్వరిగా అలంకరించారు. సంజీవనగర్ రామాలయంలో లక్ష్మీవేంకటేశ్వరస్వామికి ఉదయంసు ప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు, ఉత్సవ మూర్తులకు తిరుమంజన సేవలు జరిపించి ప్రత్యేకంగా అలంకరించారు. శివాలయంలోని కాశీవిశ్వనాథునికి, కాశీవిశాలాక్షికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. 11 హోమగుండాల్లో మహాచండీ యాగం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని మహిషాసురమర్దినిగా అలంకరించారు.



సంజీవనగర్ రామాలయంలో మహాచండీ యాగంలో పాల్గొన్న భక్తులు



హరివరంలో అమ్మవారికి చీరసారె తీసుకొచ్చిన మహిళలు

బ్రహ్మనందీశ్వరస్వామి దేవస్థానంలో..

బ్రహ్మనందీశ్వరస్వామికి ఉదయన్నే మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, పార్వతీదేవికి పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. మహానందీశ్వర కామేశ్వరి సహిత ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ గావించారు. సాయంత్రం అమ్మవార్లను మహిషాసురమర్దిని, దుర్గాదేవిగా అలంకరించారు. మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో దుర్గాదేవి విగ్రహాన్ని నెలకొల్పి అమ్మవారిని రాజరాజేశ్వరిదేవిగా అలంకరించారు. రెవెన్యూ క్వార్టర్స్‌లో అమ్మవారు రాజరాజేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

జయజయహే మహిషాసురమర్దిని

చాగలమర్రి: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముత్యాలపాడు గ్రామంలో 9వ రోజు శుక్రవారం రాత్రి అమ్మవారు శ్రీగాయత్రీదేవి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థానం అర్చకులు బనగానపల్లె రవికుమార్ వేద మంత్రోచ్ఛారణతో ఉదయం అమ్మవార్లకు ఆదిత్యాది నవగ్రహజపములు, మహానైవేద్యం, మహామంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం పూర్ణాహుతి కార్యక్రమం చేపట్టారు. గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ముడియం నరసింహారావు, కోశాధికారి మాధవనరసింహ్మాయ్య, ఉపాధ్యక్షులు రామకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.



బ్రహ్మనందీశ్వరస్వామి ఆలయంలో మహిషాసురమర్దిని, దుర్గాదేవి అలంకారాల్లో కామేశ్వరి దేవి



ఇంజేడులో మహిషాసురమర్దిని



దొర్నిపాడులో దుర్గాదేవిగా అమ్మవారు

ఉయ్యాలవాడ: మండల కేంద్రంలో, ఇంజేడులో అమ్మవారు మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే హరివరంలో పల్లె మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలలు అమ్మవారికి చీర, సారె, గాజులు, పండ్లు పూలతో దుర్గమ్మకు ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించారు.

దొర్నిపాడు: స్థానిక కన్యకాపరమేశ్వరీ శుక్రవారం అమ్మవారు దుర్గాదేవీగా కొలువుదీరారు. మురళీ కృష్ణమూర్తి, శరత్‌బాబు, సముద్రాల వెంకటసుబ్బయ్య కుటుంబాలు ప్రత్యేక పూజలు చేశారు.

నవరాత్రి ఉత్సవం.. భక్తజన పరవశం

- వాసవాంబాదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు
- అహోబిలంలో శాస్త్రోక్తంగా నవమి పూజలు

ఆళ్లగడ్డ: నియోజవర్గంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో తొమ్మిదో రోజైన శుక్రవారం స్థానిక అమ్మవారి శాలలో వెలసిన కన్యకాపరమేశ్వరి దేవి వాసవాంబ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయ ప్రాంగణంలో చండీయాగం, పూర్ణాహుతి నిర్వహించారు. వేద మంత్రోచ్చరణల మధ్య అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించేందుకు పట్టణ ప్రజలతో పాటు సమీప గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు.

కమనీయం.. నవమి మహోత్సవం

ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నవమి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున మూలమూర్తులను సుప్రభాతసేవతో మేలుకొలిపి దివ్యదర్శనం అనంతరం నిత్యపూజలతో పాటు ప్రత్యేక అష్టమి పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రహ్లాదవరద స్వాములను ఆలయ ముఖద్వార మండపంలో కొలువుంచి ఆలయ పండితుల, వేద మంత్రోచ్చరణలు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాల మధ్య పంచామృతాలతో అభిషేకించి నవ కలశ స్థాపన తిరుమంజనం నిర్వహించి దూపదీపాలతో మహా మంగళ హారతి అందించారు. రాత్రి ఉభయ దేవేరులతో శ్రీ ప్రహ్లాదవరదుడు విశేష అలంకరణలో పుష్ప పల్లకీపై కొలువుదీరి తిరువీధిలో విహరించారు. అనంతరం అద్దాల మండపంలో కొలువుంచి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



శ్రీవాసవాంబ దేవిగా అమ్మవారు



అహోబిలంలో ప్రత్యేక అలంకరణలో అమృతవల్లీ

పీహెచ్‌డీ ఎంట్రన్స్‌లో సత్తా



కె.షేక్షావలి

చాగలమర్రి: మండల కేంద్రంలోని జామియా మసీదు వీధికి చెందిన ఖాజీ షేక్షావలి ఏపీ పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించాడు. గత మే 2వ తేదీన హైదరాబాద్‌లో పరీక్ష నిర్వహించగా, ఇంటర్వ్యూ మే 20న ఆంధ్ర యూనివర్సిటిలో జరిగింది. అక్టోబరు 10న ఆన్‌లైన్‌లో నిర్వహించిన కౌన్సెలింగ్‌లో తిరుపతి ఎస్‌వీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ సీటును కేటాయించినట్లు షేక్షావలి తెలిపారు. షేక్షావలి 2020 లో లైబ్రరీ అండ్ ఇన్‌ఫర్మేషన్ సైన్స్‌లో ఎస్‌వీ యూనివర్సిటీ నుంచి ఎమ్మెస్సీ గోల్డ్ మెడల్ సాధించారు. 5 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై నాగ్‌పూర్ ఎయిమ్స్‌లో లైబ్రరీ అండ్ ఇన్‌ఫర్మేషన్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి ఉన్నత విద్యకు ఎంపికై సీటు సాధించిన షేక్షావలిని తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

రోడ్లపైనే మురుగు



చిన్నకంబలూరులో సీసీ రోడ్డుపై పారుతున్న మురుగు నీరు



నర్సాపురంలో పైప్‌లైన్ లీకేజీతో పారుతున్న నీరు

రుద్రవరం: మండలంలోని చిన్నకంబలూరు, రుద్రవరం, శ్రీరంగాపురం, నర్సాపురం, కోటకొండ, పెద్దకంబలూరు తదితర గ్రామాల్లో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. ఇటీవల అడపాదడపా కురిసిన వర్షాలు, గ్రామాల్లో అక్కడక్కడ పైప్‌లైన్ లీకేజీల ద్వారా వచ్చే నీరు సీసీ రోడ్లపై పారుతోంది. గుంతల్లో నిల్వ ఏర్పడుతోంది. నీటి మడుగులోనే ప్రజలు, వాహనాల రాకపోకలు సాగిస్తుండడంతో మురుగుగా మారి దుర్గంధం వెదజల్లుతోంది. అలాగే దోమల వ్యాప్తి అధికమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ప్రధానంగా చిన్నకంబలూరులో అప్పనపల్లె వెళ్లే దారిలో నీరు కాల్వలా పారుతోంది. కాలనీలో సీసీ రోడ్లు ఉన్నప్పటికీ వాటిపైనే నీరు పారుతోంది. దీంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కుటుంబాల వారు ఇంట్లో నుంచి బయటకు రావాలంటే మురుగు నీటిలో నడవాల్సి వస్తోంది. రాత్రి సమయల్లో మురుగు నీటి నుంచి వచ్చే దుర్గంధానికి తాళలేక పోతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మురుగును పారదోలేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

14న జాతీయ అప్రెంటిషిప్ మేళా

డోన్ టౌన్: ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల14వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాకు కర్నూలు, నంద్యాల జిల్లాలోని వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఐటీఐ పాసైన అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరై వివిధ కంపెనీల్లో అప్రెంటిషిప్ చేసే అవకాశం పొందాలని సూచించారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ ఎస్ఎస్‌సీ, ఐటీఐ, కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్, పాన్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, బయోడేటాతో హాజరుకావాలన్నారు. ఐటీఐ పాసై ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి అప్రెంటిషిప్ రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు.

క్రీడాకారులకు ఆర్థిక సాయం

నంద్యాల(న్యూటౌన్): ఈనెల 14వ తేదీ నుంచి గోవా రాష్ట్రంలోని వాస్కోడగామ రవీంద్ర భవన్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటున్న నంద్యాల క్రీడాకారులకు ఐఎంఏ నంద్యాల మహిళా వైద్యులు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఐఎంఏ రాష్ట్ర మిషన్ పింక్ హెల్త్ కార్యదర్శి డాక్టర్ లక్ష్మిసౌజన్య, అధ్యక్షులు నెరవాటి అరుణకుమారి తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరపున పాల్గొంటున్న నంద్యాల క్రీడాకారులు పల్లవి, మహేష్, నరసింహలకు రూ.10వేలు అందించినట్లు తెలిపారు. వైద్యులు మాధవి, గౌరవాధ్యక్షురాలు నాగమణి, నర్మదా, క్రీడాకారులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని కాపాడాలి

నంద్యాల(న్యూటౌన్): సమాచార హక్కు చట్టాన్ని కాపాడి దరఖాస్తుదారులను రక్షించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుమల్ల రహీం అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో సమాచార హక్కుచట్టాన్ని బతికించాలంటూ జిల్లా మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12న పార్లమెంట్‌లో ఆమోదం పొందిందన్నారు. చట్టం వచ్చి ఇప్పటికీ 19సంవత్సరాలు పూర్తయిందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో సమాచార హక్కు చట్ట సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 17 అంశాలతో కూడిన సెక్షన్-4, వన్‌బీని పూర్తి స్థాయిలో తెలుగులో తయారు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల మూడవ శుక్రవారం సమాచార హక్కు చట్టం దినంగా ప్రకటించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, నంద్యాల పట్టణ కార్యదర్శి శివశంకర్, రామరాజు, శ్రీనివాసులు, నాగకాంత్‌రెడ్డి, నంద్యాల మండల ఉపాధ్యక్షులు హరీఫ్, నబిరసూల్, చంద్రపాల్, మధు, పెద్దిరెడ్డి, శివరామిరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగులను నిరాశ పరచొద్దు

నంద్యాల(న్యూటౌన్): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులను 12వ పీఆర్సీ అమలు విషయంలో నిరాశ పరచవద్దని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొర్ల సుధాకర్, కాలాంగిరి కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 12వ పీఆర్సీ అమలు విషయంలో కూటమి ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. ఇంతవరకు మధ్యంతర భృతిని ప్రకటించలేదన్నారు. ఏపీజీఎల్ఐ క్లెమ్ మెచ్యూరిటీ పూర్తయినా.. సంవత్సర కాలంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను పెండింగ్‌లో ఉంచారన్నారు. డీఏ బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని, కాల పరిమితితో షెడ్యూల్ విధించి చెల్లింపు ప్రక్రియను మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ధరణి, ఉపేంద్ర, ముత్యనాయక్, వెంకటరాముడు, నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షులు రాము పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం



చాగలమర్రిలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న షేక్ మహమ్మద్

చాగలమర్రి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వాలీబాల్ క్రీడాకారుడు షేక్ సిద్ధిఖ్ జ్ఞాపకార్థం అతని తండ్రి, దాత షేక్ మహమ్మద్ ఆధ్వర్యంలో విజయదశమి పండుగ పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నియోజకవర్గస్థాయి వాలీబాల్ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. టోర్నీ విజేతలకు వరుసగా రూ.10 వేలు, రూ.7 వేలు, రూ.5 వేలు నగదు బహుమతులను ప్రకటించారు. రెండు రోజుల పాటు నిర్వహించే టోర్నీలో పాల్గొనేందుకుఆళ్లగడ్డ నియోజకవర్గ వ్యాప్తంగా 17 జట్లు నమోదు చేసుకున్నాయి. ప్రారంభ మ్యాచ్‌లో చాగలమర్రి జట్టుపై బాచేపల్లె జట్టు 10-21 పాయింట్లతో విజయం సాధించింది. క్రీడాకారులందరికీ దాతల సహకారంతో భోజన సౌకర్యం కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. హెచ్ఎం ఎంకోటయ్య, మాజీ సర్పంచ్ అన్సర్‌బాషా, పీడీ దాదాపీర్, ఎస్ఎంసీ చైర్మన్ గౌస్, హనీఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD
జోనల్ ఆఫీస్, అమరావతి
(ప్రిమిసెస్ డిపార్ట్‌మెంట్) జె.కె.సి.కాలేజ్ రోడ్డు, గుంటూరు. ఫోన్: 0866-2387135/130, సెల్: 63090 45345

ఆఫీస్ ఆవరణ లీజు కొరకు టెండర్ల ఆహ్వానం

పబ్లిక్ సెక్టార్ బ్యాంకు అయిన ఇండియన్ బ్యాంక్ వారి బ్రాంచీలు/ ఆఫీసుల కొరకు శ్రీనివాస సెంటర్, నంద్యాలలో 1100 చ॥అ॥ నుండి 1600 చ॥అ॥ల కార్పెట్ ఏరియా, పార్కింగ్ సౌకర్యం ప్రాధాన్యంగా గ్రౌండ్‌ఫ్లోర్ కలిగిన, 15 సం॥ల లీజు వ్యవధితో ఇవ్వ ప్రతిపదికన ఆసక్తిగల ఆఫీసు ప్రిమిసెస్ యజమానుల (నిర్మించిన/నిర్మాణంలో ఉన్న) నుండి 2 బిడ్ విధానంలో (టెక్నికల్ & ఫైనాన్షియల్ బిడ్) టెండర్లను ఆహ్వానించుచున్నాము.

ఇండియన్ బ్యాంక్ వారి పేరిట తేది: 14-10-2024 నుండి 31-10-2024 వరకు డిమాండ్ డ్రాఫ్ట్ రూ. 250/- (నాన్ రీఫండబుల్) చెల్లించి, టెండరు ఫారంలను క్రింద పేర్కొన్న చిరునామా నుండి పొందవచ్చు. బిడ్లు సమర్పించుటకు చివరి తేదీ: 31-10-2024.

మిగతా టెండర్ వివరాలను మా వెబ్‌సైట్ www.indianbank.in నుండి పొందవచ్చును. ఎలాంటి కారణములు చూపకుండా ఏదేని అన్ని ఆఫర్లను తిరస్కరించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉన్నది.

జోనల్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్, జోనల్ ఆఫీస్, (ప్రిమిసెస్ డిపార్ట్‌మెంట్), అమరావతి, # 235/3, జె.కె.సి.కాలేజ్ రోడ్డు, గుజ్జనగుండ్ల, గుంటూరు - 522006. ఫోన్: 0866-2387135/130,సెల్: 63090 45345

జగన్ ఆర్థో హాస్పిటల్
విజయదశమి శుభాకాంక్షలు
డా॥ కె.జగన్ మోహన్ రెడ్డి
Reg. No. 67498 MBBS, MS (Ortho)
మణిపాల్ విశ్వవిద్యాలయము (గోల్డ్ మెడలిస్ట్)
ఎముకలు, నరాలు మరియు కీళ్ళ వ్యాధి నిపుణులు
సీనియర్ రెసిడెంట్, మణిపాల్ హాస్పిటల్స్
త్వరలో మార్చబడును
జగన్ ఆర్థో హాస్పిటల్
తేజశ్విని హోటల్ ప్రక్క సందు, ఇస్కఫ్ వెనుకకు, నంద్యాలలోని టి.టి.డి. కళ్యాణమండపం రోడ్‌లోకి
సెల్: 96524 88788
ఆరోగ్య శ్రీ EHS, PRIVATE INSURANCE నందు ఆపరేషన్లు చేయబడును.

దసరా శుభాకాంక్షలు
ఆళ్ళగడ్డ ప్రజలకు, మా కస్టమర్ మహాశయులకు మా యొక్క హోటల్ తరపున దసరా శుభాకాంక్షలు.
దసరా సందర్భాన కొత్త రుచులతో మా హోటల్ తెరవబడుతుంది.
మద్దిలేటి హోటల్

విజయదశమి మరియు దీపావళి శుభాకాంక్షలతో...
శ్రీ సాయి మల్టి స్పెషాలిటీ హాస్పిటల్
నంద్యాల కిడ్నీ & యూరాలజి సెంటర్
రాయలసీమలో మొట్టమొదటి లేజర్ సెంటర్
Dr. NTR Vaidya Seva
డా॥ మల్లీశ్వరి
M.D. SVIMS Tirupathi
Assistant Professor
Anaesthesia & Critical Care
గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు.
డా॥ కె.భార్గవ వర్ధన్ రెడ్డి
M.S., MCh (Urology), NIMS
Assistant Professor
Sr. Urologist & Tranplant Surgeon
Council Member AP & TS Urology Society
కిడ్నీ & మూత్రకోశ వ్యాధి నిపుణులు
ఎటువంటి కుట్లు, కోత, రక్తస్రావం లేకుండా అధునాతన లేజర్ శస్త్రచికిత్స.
అయ్యప్పస్వామి గుడి ఎదురుగా, బైపాస్‌రోడ్, సంధ్యా థియేటర్ లైన్, నంద్యాల. Cell: 95815 76760

